RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 195 బుధవారం, జూలై 22, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## తెలంగాణలో బీజేపీ బెంగాల్ ఫార్ములా

# రంగంలోకి కొత్త వ్యూహకర్తలు, గేమ్ ఛేంజ్..!!

**న్యూఢిల్లీ :** తెలంగాణ పైన బీజేపీ గురి పెట్టింది. దక్షిణాది పైన ఫోకస్ చేసిన పార్టీ నాయకత్వం తెలంగాణ ఎన్నికలను ఈ సారి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. కాంగ్రెస్ దక్షిణాది రాష్ట్రాల్లో మరింతంగా బలపడే ఆలోచనల వేళ బీజేపీ అలర్ట్ అయింది. అందులో భాగంగా తెలంగాణలో కొత్త వ్యూహకర్త లను రంగంలోకి దింపింది. పశ్చిమ బెంగాల్ లో అమలు చేసిన ఫార్ములానే ఇక్కడే అనుసరించా లని నిర్ణయించారు. ఇందు కోసం కీలక నేతలకు బాధ్యతలు అప్పగించారు.

తెలంగాణ పైన బీజేపీ ఈ సారి కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఇప్పటికే నేతల మధ్య విభేదాల పైనా హెచ్చరికలు చేస్తోంది. నేతలు సమన్వయంతో పని చేయాలని.. లేకుంటే ఎలాంటి చర్యల కైనా వెనుకాడేది లేదని పార్టీ తేల్చి చెబుతోంది. ఇదే సమయంలో బెంగాల్ లో రికార్డు మోజార్టీ సాధించిన బీజేపీ



తెలంగాణలోనూ అదే ఫార్ములా అనుసరించాలని డిసైడ్ అయింది. బెంగాల్ లో ఎన్నికలకు రెండేళ్ల ముందు నుంచే ప్రణాళికలను అమలు చేసి సక్సెస్ అయింది.

అందులో భాగంగా బీజేపీ కోసం ప్రధానంగా పని చేసే రెండు ఎన్నికల స్ట్రాటజీ టీంలు.. ఏబీఎం, జార్విస్ సంస్థలు రంగంలోకి దిగాయి. తెలంగాణలో రాజకీయ పరిస్థితులు.. బీజేపీ బలాలు-బలహీనతల తో పాటుగా కొత్త వ్యూహాల పైన పార్టీకి నివేదికలు ఇవ్వనున్నాయి. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయనున్నాయి. ఇక.. అమిత్ షా టీం నేరుగా తెలంగాణ బాధ్యతలు పర్యవేక్షిస్తోంది. పశ్చిమ బెంగాల్ లో గెలిచిన తరువాత బీజేపీ వై నాట్ తెలంగాణ నినాదం వినిపిస్తోంది. మమత ను ఓడించిన వ్యూహాలే తెలంగాణలోనూ అమలు చేయటం ద్వారా అధికారం దక్కుతుందనే నమ్మకంతో పార్టీ నేతలు ఉన్నారు. ఇందు కోసం పార్టీ అధినాయకత్వం నమ్మే రెండు పొలిటికల్ కన్సెల్టెన్సీలకు బాధ్యత అప్పగించింది. వీరితో పాటుగా పార్టీ ముఖ్య నేతల టీంలు రంగంలోకి దిగాయి. వీరు నేరుగా బీఎల్ సంతోష్ కు రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## రాహుల్ గాంధీ ధర్నాకు

# రేవంత్ రెడ్డి మద్దతు





**హైదరాబాద్:** ప్రధాని మోదీ ఇంటి ముందు కాంగ్రెస్ అగ్రనేతలు చేపట్టిన నిరసనకు సీఎం రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పేపర్ లీకేజీ, పరీక్షల్లో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న యువతకు కాంగ్రెస్ అగ్రనేతలు అండగా ఉన్నారని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. దేశ యువతకు పూర్తి మద్దతు ప్రకటించారు. నీట్ వివాదం, పేపర్ లీకేజీ వంటి ఘటనలకు బాధ్యత వహిస్తూ.. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసన.. పార్లమెంటు మార్చ్ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. పార్లమెంటు ముట్టడికి వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం.. వాటికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో.. గురవుతోంది.

## కాంగ్రెస్ వచ్చాకే..

# రైతులకు కష్టాలు



**లక్షెట్టిపేట, జూలై 21 :** గత బీఆర్ఎస్ హయాంలో రైతులు రాజులుగా బతికారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే రైతులకు లేని కష్టాలు వచ్చాయ ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ ఆర్ అన్నారు. లక్షెట్టిపేటలో సోమవారం బీఆర్ఎస్ పా ర్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఆ యన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటై 32 నెలల్లో రైతుబంధు నాలుగు సార్లు ఎగ్గొట్టిందన్నారు. సీఎంకు రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నా రు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చే యూ రియాకు యాప్ పెట్టి అష్టకష్టాలు పెడుతుందన్నారు. రేవంత్ చేతకాని పాలన వల్ల రైతులు పండించే పం టలకు సరైన సమయానికి నీరు రాదని, యూరియా దొరకదని, ఇవన్నీ లేకున్నా అష్టకష్టాలు పడి రైతులు వాళ్లకు తోచినట్లు పంట సాగు చేసి ధాన్యం కొను గో లు కేంద్రాలకు మండిపడ్డారు.

## తెలంగాణలో కొత్తగా స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్..

# హైడ్రా, ఈగల్ తరహాలో..

**హైదరాబాద్:** రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతూ, ఖజానాను గుల్ల చేస్తున్న అక్రమార్కులు, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకో వడానికి తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధికి నిధుల కొరత రాకుండా ఉండాలంటే ఆదాయ వనరులను పెంచుకోవడమే కాకుండా.. అందులో జరుగుతున్న అక్రమాలను అరికట్టడం అత్యంత కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ భూముల ఆక్రమణల నిరోధానికి ఏర్పాటు చేసిన హైడ్రా, మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకొచ్చిన ఈగల్ తం హాలోనే... రాబడి పెంచే శాఖల్లో జరిగే లీకేజీలను అరికట్టడానికి ప్రత్యేకంగా స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నెలకొల్పాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.



సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి రావలసిన వాస్తవ ఆదాయం ఆశించిన స్థాయిలో రాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబడి తగ్గుతున్న తీరుపై ఆరా తీసిన సందర్భంగా.. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అక్రమాల వల్లే ఖజానాకు విపరీతమైన నష్టం జరుగుతోందని అధికారులు ప్రాథమిక నివేదికలు ఉంచారు. ముఖ్యంగా వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, భూగర్భ వనరులు, పౌర సరఫరాలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల వంటి కీలక శాఖల్లో భారీగా లీకేజీలు జరుగుతున్నట్లు ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలు సేకరించింది. పన్నుల ఎగవేత, అక్రమ రవాణా, నకిలీ రిజిస్ట్రేషన్లు, మైనింగ్ దోపిడీ వంటి చర్యల ద్వారా కొందరు వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

# ఒట్ల మీద ఉన్న శ్రద్ధ..

## నీటి బొట్ల మీద పెట్టు..

### - సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు హితవు




**హైదరాబాద్:** కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేశావని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళ్లు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీ నివాసం దగ్గర

# రాహుల్ ధర్నా

**న్యూఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. నిన్న( సోమవారం) జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఇంటర్‌నెట్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. నిన్న( సోమవారం) జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన



లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్నారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కోడి చెరువు భూములను పవన్ కళ్యాణ్ ఆక్రమించలేదు

# హైడ్రా రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి:** కోడి చెరువు భూముల వివాదంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. చట్టబద్ధంగానే పవన్ కళ్యాణ్ ఆ భూమిని కొనుగోలు చేశారని తేల్చి చెప్పారు. ప్రస్తుతం అందులో 6, 7 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. అయితే.. చెరువును ఆక్రమించడం, మట్టి నింపడం లేదా నీటి ప్రవాహాన్ని అడ్డుకునే నిర్మాణాలు చేపట్టినట్లు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. చెరువులో కంచె వేయడం మాత్రమే నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు చెందిన జన్వాడ కోడి చెరువు భూముల వివాదంపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ భూమి ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో ఉన్న మాట వాస్తవమేనని పేర్కొన్నారు. అయితే కోడి చెరువును ఆక్రమించడం లేదా అందులోని నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించేలా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో.. రాజకీయ వర్గాల్లో



కొనసాగుతున్న వివాదానికి కొత్త మలుపు తిరిగింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2014లోనే పవన్ కళ్యాణ్ జన్వాడలో సుమారు 10 ఎకరాల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత 2016-17లో జరిగిన రీ మార్కింగ్ ప్రక్రియలో ఆ భూమిలో సుమారు 6 ఎకరాల నుంచి 7 ఎకరాల భూమి.. కోడి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చినట్లు గుర్తించారు. మిగిలిన 3 ఎకరాల నుంచి 4 ఎకరాలు మాత్రం ఎఫ్‌టీఎల్ వెలుపల ఉన్నాయని హైడ్రా కమిషనర్ తెలిపారు. చెరువు పరిధిలో పట్టా భూములు ఉండటం అసాధారణం కాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని.. అలాంటి భూముల్లో వ్యవసాయం చేయవచ్చని చెప్పారు. అయితే చెరువును దెబ్బతీసే నిర్మాణాలు, నీటి ప్రవాహాన్ని అడ్డుకునే పనులు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ భూమిలో పవన్ కళ్యాణ్ అలాంటి ఉల్లంఘనలు ఏవీ గుర్తించలేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ చేసిన తప్పు ఏదైనా ఉందంటే చెరువు పరిధిలో కంచె ఏర్పాటు చేయడమేనని ఏవీ రంగనాథ్ వ్యాఖ్యానించారు. చెరువు పరిధిలో ఫెన్సింగ్ చేయకూడదని.. అయితే దానికితప్ప చెరువును పూడ్చివేయడం, మట్టి నింపడం లేదా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. ఇక తమ విచారణలో తెలిపారు.

## ఇరాన్ ను పాతికేళ్లు వెనక్కు నెట్టాం..

## అంతం చేసే వరకూ వదలం

### : ట్రంప్ సంచలనం



**అమెరికా :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్ కు తీవ్ర హెచ్చరి కలు జారీ చేశారు. ఇరాన్ లోని ప్రముఖ న్యూక్లియర్ కేంద్రం అయిన నతాంజ్ న్యూక్లియర్ సైట్ ను పేల్చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దాడిని ఆపలేదని స్పష్టం చేశారు. ఇరాన్ పై ఎంతలా దాడి చేశామో అక్కడి ప్రజలు, నాయకులకు మాత్రమే తెలుసని మిగతా వారికి తెలియదని ట్రంప్ అన్నారు. ఈ దాడులతో ఇరాన్ కోల్పోయిదాన్ని పొందడానికి మరో 20 నుంచి 25 ఏళ్లు పడుతుందని అన్నారు. అయితే మేము రేపే ఇరాన్ నుంచి వెళ్లిపోయినా అది తమకు పెద్ద విజయమే అని అన్నారు. కానీ తాము ఇరాన్ అంతు చూసేవరకూ వెనకడుగు వేయమని తెలిపారు. ఇక ఇరాన్- అమెరికా మధ్య భీకర పోరు కొనసాగుతూనే ఉంది. కువైట్, బహ్రెయిన్ లోని అమెరికా మిలిటరీ స్థావరాలపై దాడులు చేసినట్లు ఇరాన్ కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ స్పష్టం చేసింది. ఈ రెండు దేశాల్లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ పైనా క్షిపణులు ప్రయోగించినట్లు పేర్కొంది. మరోవైపు గత పది రోజులుగా ఇరాన్ లోని అనేక ప్రాంతాలు, స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేస్తోంది.

# మాదారంలో 95 శాతం పూర్తయిన ఎస్ఐఆర్ ప్రక్రియ

**- గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ - బోయిని రాములు**



**పరిగి, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మాదారం సర్పంచ్ బోయిని రాములు తెలిపారు. పరిగి మండలం మాదారం గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ 95 శాతం పూర్తి కావడం అభినందనీయమని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు అన్నారు. ప్రక్రియను అత్యంత వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేసిన బిఎల్ఓలు, బిఎల్ఏల, కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ సందర్భంగా బోయిని రాములు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని మాదారంలో సిబ్బంది ఎంతో బాధ్య తాయుతంగా నిర్వహించారు. ప్రతి ఓటరు వివరాలను సరిచూస్తూ 95% ప్రక్రియను పూర్తి చేయడం పట్ల సంతోషంగా ఉంది. మిగిలిన ఐదు శాతం పనిని కూడా త్వరలోనే పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి. ?ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన యువత తప్పకుండా తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తున్న బిఎల్ఓలు, బిఎల్ఏలకు ఆయన గ్రామస్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల తలలు పగలగొట్టడమే బిజెపి లక్ష్యమా..

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి**

**- రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీకాంత్**

**పరిగి, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ )** భగత్ సింగ్ వారసులుగా ప్రాణాలు పోయినా సరే విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతాం.. ఎన్ని లాఠీఛార్జ్‌లు చేసినా విద్యార్థి ఉద్యమాలు ఆగవని రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కేంద్ర ప్రభుత్వ తీరుకు మంగళవారం షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ఆందోళన చేపట్టడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్-యూజీ పరీక్షల అక్రమాలను నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్రూరత్వానికి ఒడిగట్టిందని ఎస్ఎఫ్ఐ మండిపడింది.




విద్యార్థులపై లాఠీచార్జ్ చేసి తలలు పగలగొట్టడం, బాష్పవా యువు ప్రయోగించి భయానక వాతావరణాన్ని సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురిచేసి నిరసనలను అణచివేయలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతగిరిపల్లిలో కోట్ల విలువైన ‘గ్రామకంఠం’ స్వాహా..

**- తహసిల్దార్‌కు సీపీఎం, అంబేద్కర్ యువజన సంఘం ఫిర్యాదు**

**- కబ్జాదారులపై చర్యలు తీసుకోకుంటే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం**

**- సంబంధిత అధికారులకు ప్రజాసంఘాల హెచ్చరిక**



**వికారాబాద్, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** గ్రామకంఠం భూమి కబ్జా చేసిన కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోతే స్పీకర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించిన సిపిఎం, అంబేద్కర్ యువజన సంఘం, రైతు సంఘం నాయకులు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి 20వ 10వ వార్డుల మధ్యలో ఉన్న గ్రామకంఠం ప్రభుత్వ భూమిని (104 సర్వే నెంబర్ పక్కన) కొంతమంది అధికార పార్టీ నాయకులు అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ అక్రమాలకు పాల్పడు తున్న వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అంబే ద్కర్ యువజన సంఘం, సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం వికారాబాద్ తహసిల్దార్, కు వినతిపత్రం ఇచ్చి ఫిర్యాదు చేయడం జరి గింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈ భూకబ్జాలపై ఇది వరకే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా విడచెవిన పెట్టడం దారుణ మన్నారు. ?అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామకంఠం భూమిని కాపాడి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే.. వికారాబాద్ ఎమ్మెల్యే, క్యాంపు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శి రైతు సంఘం నాయకు లు ఆర్. మహిపాల్ , ?అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వంగూరి అనంత య్య, రంద నర్సింలు, పెద్ద రాములు, పారమటి బుచ్చయ్య, రంద రాజు, వంగూరి రాములు, రంద చంద్రయ్య, కృష్ణ, నర్సిములు, శ్రీనివాస్, నరేష్, సాయన్న, బాలు, చరణ్, నాగరాజు, శేఖర్, బి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఓ నిందితుడి అరెస్టు



**ధారూర్, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అధికారుల కళ్ళు కప్పి గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విగ్రహాలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించిన ఘటన వికారాబాద్ జిల్లా దారుడు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దారుల్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో అక్రమంగా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని స్థానికుల నుంచి అందిన ముందస్తు సమాచారం ఆధారంగా దారూరు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, గంజాయి విక్రయిస్తున్న దత్తాత్రేయ (20) అనే నిందితుడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదు. గంజాయి అమ్మకాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాం. స్థానికుల సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామన్నారు. మండలంలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా గంజాయి అమ్మకాలకు సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని" ఎస్సై వెల్లడించారు. ?గంజాయి మూలాలను శోధించేందుకు ఈ ముఠా వెనుక ఉన్న మరికొందరిని పట్టుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# కలగానే మిగిలిన ‘ముదిరాజ్ భవనం’

**- భూమి పూజ చేశారు.. జెండా పాతారు.. నిర్మాణం మరిచారు.**

**- నిధుల జాప్యమా.. లేక మభ్యపెట్టే రాజకీయమా..**

**- పరిగి ఎమ్మెల్యే తీరుపై ముదిరాజ్ ల ఆగ్రహం..**

**- నిధులు కేటాయించే వెంటనే ముదురాజు భవనం నిర్మించాలి..**

**- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్,**



**పరిగి, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అట్టహాసంగా భూమి పూజలు చేయడం, జెండాలు పాతడం.. ఆ తర్వాత నిర్మాణాలు పట్టించుకోకుండా వదిలేయడం నాయకులకు అలవాటుగా మారిందనడానికి వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో నిర్మాణానికి నోచుకోని ‘ముదిరాజ్ భవనమే’ సజీవ సాక్ష్యమని ఆ వర్గం ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థలం కేటాయించి, శంకుస్థాపన చేసి ఇన్ని రోజులైనా ఇప్పటికీ భవన నిర్మాణ పనులు అంగుళం కూడా ముందుకు పడకపోవడంతో పరిగి నియోజకవర్గ ముదిరాజులు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, తెలిపారు.. ముదిరాజ్ భవనం నిర్మాణంపై అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు స్థానిక ప్రజాప్రతినిధుల వైఖరిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవన నిర్మాణానికి నిధులు మంజూరై పనుల్లో జాప్యం జరుగుతోందా.. లేదా కేవలం ముదిరాజులను మభ్యపెట్టేందుకే స్థలం కేటాయింపుతో సరిపెట్టుకుంటూన్నా రా? అని ముకుందా నాగేశ్వర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓట్ల అవసరం ఉన్నప్పుడు హామీలు గుప్పించడం.. గెలిచాక హడావుడిగా భూమి పూజలు చేసి మభ్యపెట్టడం ప్రజాప్రతినిధులకు అలవాటుగా మారింది" అని ముదిరాజ్ మహాసభ కార్యదర్శి మండిపడ్డారు. భూమి పూజ చేసి ఏడాది కావస్తున్న ముదిరాజ్ భవన నిర్మాణం అంగుళం కూడా ముందుకు పడకపోవడంపై వారు స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఎమ్మెల్యే ఈ ‘ముదిరాజ్ భవనం’ నాటకానికి తెరలేపారని ఆయన ఆరోపించారు. కేవలం తమ సామాజిక వర్గం ఓట్లను దండుకోవడమే ధ్యేయంగా అట్టహాసంగా భూమి పూజలు చేయడం, జెండాలు పాతి ఆ తర్వాత నిర్మాణాన్ని పూర్తిగా గాలికి వదిలేయడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు.

**- నిధుల జాప్యమా? మభ్యపెట్టే రాజకీయమా?**

?భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరయ్యాయా లేదా? నిధులు వస్తే పనుల్లో ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతోంది? అని ముకుందా నాగేశ్వర్ ఘాటుగా నిలదీశారు. ఒకవేళ నిధులు రాకుండానే శంకుస్థాపనల పేరిట హడావుడి చేశారా? లేక కేవలం స్థలం కేటాయింపుతో తమను మభ్యపెట్టాలని చూస్తున్నారా? అని తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. ?"ముదిరాజుల సహనాన్ని తక్కువగా భావించవద్దు. ఓట్ల కోసం వచ్చి కేవలం హామీలతో కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకోం. తక్షణమే ముదిరాజ్ భవన నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి పనులు ప్రారంభించాలి. లేకపోతే రాబోయే ఎన్నికల్లో పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముదిరాజులంతా ఏకమై నాయకులకు తగిన గుణపాఠం చెబుతమని రాష్ట్ర ముదిరాజ్ మహా సభ కార్యదర్శి ముకుందా నాగేశ్వర్ హెచ్చరించారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మూగజీవి బలి.

**- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న గ్రామస్తులు**



**పూడూర్, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం గొంగుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విషాదం చోటుచేస ుకుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగిపడటంతో ఓ ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ?గ్రామ శివారులో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ఒకవేళ ఆ సమయంలో మేకల కాపరులు, రైతులు, గానీ ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నాం ు.?కళ్లెదుటే పాడి ఆవు మృత్యువాత పడటంతో ఆవు యజమాని మోనాచారి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఆవులే నమ్ముకుని జీవిస్తున్న ఆ పేద కుటుంబాన్ని ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రూ. ఆర్థిక సహాయం అందించాలని, నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# యువతను మింగేస్తున్న ‘మత్తు’ మహమ్మారి

- తల్లిదండ్రులు మేల్కొకపోతే భవిష్యత్తు శూన్యమే..
- పిల్లలు చెడు దారిన పడడానికి తల్లిదండ్రుల నిర్లక్ష్యమేనా?
- మత్తు రహిత సమాజం కోసం ఏకమవ్వాలి..
- పరిగి డీసీఎంఎస్ సంతోష్

**పరిగి, జులై 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** నేటి సమాజంలో భావి భారత పౌరులుగా మారాల్సిన యువత, పక్కదారి పడుతూ మత్తు పదార్థాల రొంపిలోకి దిగుతుండటం అత్యంత విచారకరమని, కలవరపెడుతున్న అంశమని పరిగి డీసీఎంఎస్ సంతోష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై, కన్నతల్లిదండ్రులను, సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే మారణ మృగాలుగా యువకులు తయారవుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. నేడు యువత మత్తులో ఊగుతూ జీవితాలను నాశనం చేసుకుంటుంటే.. దానికి తల్లిదండ్రుల నిఘా లోపించడం, వారి అలసత్వమే ప్రధాన కారణం అని చెప్పక తప్పదు.. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు. ఎవరితో తిరుగుతున్నారు. వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పులు వస్తున్నాయి. అని గమనించాల్సిన కనీస బాధ్యత తల్లిదండ్రులపై లేదా.. కేవలం డబ్బులు ఇచ్చి, కావలసినవి కొనిచ్చి వదిలేస్తే సరిపోదు. పిల్లల పెంపకంలో పర్యవేక్షణ లేకపోతే, రేపు ఆ పిల్లలే మీ కుటుంబానికి, సమాజానికి శాపంగా మారతారని సంతోష్ తల్లిదండ్రులకు సూచించారు.



**- పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే..**

?రేపటి మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. మత్తు పదార్థాల ముఠాలు మన వీధుల్లోకి జొరబడి, రక్తం పంచుకు పుట్టిన పిల్లల జీవితాలతో ఆడుకుంటుంటే చూస్తూ ఊరుకుందామా? తల్లిదండ్రులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి. మీ పిల్లల ప్రతి కదలికను కనిపెట్టండి. వారి స్నేహితులు ఎవరు, వారు ఎలాంటి అలవాట్లకు లోనవుతున్నారో గమనించండి. మత్తు రాకాసి బారిన పడకుండా పిల్లలను కాపాడుకోవాల్సిన మొదటి బాధ్యత తల్లిదండ్రులదే. లేదంటే రేపు కన్నీరు మున్నీరుగా ఏడ్చినా ప్రయోజనం ఉండదని సంతోష్ కోరారు.

**- చిల్లర వ్యాపారం ముసుగులో ‘మత్తు’ దందా..**

చదువుకుని, కష్టపడి పైకి రావాల్సిన వయసులో మన యువకులు టీ కొట్లు, పాన్ డబ్బాల చుట్టూ చేరి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. వ్యాపారులు కేవలం స్వల్ప లాభాల కోసం లేత వయసున్న పిల్లలకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలను టీ కొట్లు, పాన్ డబ్బాల వెనుక రహస్యంగా విక్రయిస్తున్నారు. ఇది కేవలం నేరం మాత్రమే కాదు... ఒక తరాన్ని నిలువునా పూడ్చిపెట్టే ఘోరమైన కుట్ర! ఇలాంటి అక్రమ దందాలను చూస్తూ ఊరుకునేది లేదు.

**- మత్తు రహిత సమాజం కోసం ఏకమవ్వాలి..**

గంజాయి విక్రయదారులు, సరఫరాదారులపై పోలీసులు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సంతోష్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వారి సమాచారాన్ని వెంటనే అధికారులకు అందించాలని పిలుపునిచ్చారు. యువత తమ బంగారు భవిష్యత్తును మత్తు పదార్థాల కోసం బలి చేయవద్దని, మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ‘టెన్సింగ్ నార్గే’ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం



**హనుమకొండ చౌరస్తా:** టెన్సింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కొత్త ప్రశాంత్ మంగళవారం తెలిపారు. అర్హతలగలవారు జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు కామన్ అవార్డ్స్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సాహస రంగంలో అసమాన ప్రతిభ చూపిన వ్యక్తుల విజయాలను గుర్తించడానికి యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ‘టెన్సింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు’ను ప్రారంభించిందని ప్రశాంత్ వెల్లడించారు. ఆఫ్‌లైన్ మోడ్ ద్వారా మంత్రిత్వ శాఖలో సమర్పించిన దరఖాస్తులను తిరస్కరిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలన విభాగాల యువజన / క్రీడా శాఖ లేదా ఇండియన్ మౌంటనీరింగ్ ఫౌండేషన్ వంటి గుర్తింపు పొందిన అడ్వెంచర్ ఇన్స్టిట్యూట్ లేదా ఆర్మీ/ నేవీ/ వైమానిక దళం లేదా ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు లేదా ఇలాంటి ఇతర పారా మిలిటరీ దళాలు అవార్డు కోసం సిఫారసు చేయవచ్చన్నారు. సంబంధిత విభాగాలు/ సంస్థలు దరఖాస్తుదారునికి తమ సిఫారసును ఈ-మెయిల్ ద్వారా లేదా మరేదైనా తగిన పద్ధతి ద్వారా అందించవచ్చని తద్వారా వారు అవార్డుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఆర్మీ/నేవీ/వైమానిక దళంలోని సేవలందించే సిబ్బందికి సంబంధించిన అన్ని నామినేషన్లను వారి సంబంధిత అడ్వెంచర్ సెల్/డైరెక్టరేట్ సిఫారసు చేయాల్సి ఉంటుందని, ఈ అవకాశాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.3 సంవత్సరాల నుంచి చేసిన సాహస కృత్యాల గురించి వివరిస్తూ 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి ఆగస్టు 20లోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం






**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సూచించిన సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు.కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది.కోర్టు ఉత్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టారాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది.

# తెగిన రోడ్డు రెండు రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు

**ములుగు :** ములుగు జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల వృక్షాలు నేలకూలాయి. వాజేడు మండలంలోని జాతీయ రహదారి 163 పై ఇసుక వాగు బ్రిడ్జి వద్ద తాత్కాలిక రోడ్డు వర్షానికి తెగిపోవడంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి రాకపోకలు నిలిచిపోయాయి.



# ప్రభుత్వ టీచర్ల కోసం టెట్



రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీ టెట్ చైర్‌పర్సన్ ఈ నికోలస్ మంగళవారం విడుదల చేశారు. ఈ టెట్ పరీక్షలు ఈ ఏడాది సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహించనున్నారు.

**అర్హతలు**

ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు ఈ పరీక్షలు రాయడానికి అర్హులు. అర్హులైన వారు పేపర్-1, పేపర్- 2 పరీక్షల కోసం ఆన్‌లైన్‌లో జూలై 29 లోగా దరఖాస్తు చేసుకోవాలి.

**ఫీజు**

పేపర్-1 లేదా పేపర్-2 ఒక్క పేపర్ రాసేవారికి రూ. 750, రెండు పేపర్లు రాసేవారికి రూ. 1000 ఫీజు ఉంది. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఒక్కో పేపర్‌కు రూ. 700, రెండు రాస్తే రూ. 950 ఫీజు నిర్ణయించారు. ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు. ప్రభుత్వ టీచర్ల కోసం ఏటా రెండుటెట్ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారు

# కేసీఆర్ ఒక్కో రైతుకు వెంటనే రూ.5 లక్షలు ప్రకటించాలన్నారు కేటీఆర్

**హైదరాబాద్ :** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెచ్చిన ధాన్యం 30 రోజులు, 60 రోజులైనా కొనేటోడు దిక్కు లేడు.. సంచులు ఇచ్చేటోడు దిక్కులేడు. ఈ దిక్కు దివానం లేని ప్రభుత్వంలో అన్నదాతకు దిక్కులేని పరిస్థితి వస్తే ఆ పంటను కాపాడుకునే ఆ కొనుగోలు కేంద్రం దగ్గరే కాపు కాసి ఉన్నప్పుడు గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. మే 6న లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపాడుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలుగురు రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు.



**ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..** నలుగురు రైతులు చనిపోతే వారికి న్యాయం చేయాలని మా బీఆర్ఎస్ నాయకులు జీవన్ రెడ్డి, దివాకర్ రావు 8 గంటలు ధర్నా చేసినా.. దున్నపోతు మీద వాన పడ్డట్లు ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. చివరికి ఏదో మొక్కుబడిగా ఒప్పుకున్నారు.. చూస్తాం.. చేస్తాం అని ఒప్పుకున్నరు.. కానీ ఈ రోజు వరకు దాదాపు 2 నెలలు గడిచిపోయినా స్పందన లేదు. కనీసం మానవత్వం అనే ఆలోచన కూడా లేదు. ఈ నలుగురు జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయిన తర్వాత నాకు దివాకర్‌రావు, జీవన్ రెడ్డి కలిసి ఫోన్ చేశారు. అన్నా పార్టీ తరపున మనమైనా ఏమన్నా చెప్పాలే.. ఎందుకంటే రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నారు.. వారికి అండగా నిలబడాలన్నారు. ఆ రోజు మేం వరంగల్‌లో ఉన్నం.. రైతు సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నాం. అదే రోజు ఈ బాధాకరమైన సంఘటన జరిగింది. వెంటనే కేసీఆర్‌ను అడిగినం. మంచిర్యాల జిల్లాలో జరిగిన ఈ విషాదానికి పార్టీ తరపున తప్పకుండా మనం అండగా నిలబడదాం.. ఒక్కో రైతుకు రూ.5 లక్షలు వెంటనే ప్రకటించాలని కేసీఆర్ చెప్పారన్నారు.

**జరిగింది ఒక విషాదం..**

ఇవాళ శోకసంద్రంలో ఉన్న రైతు కుటుంబాలను నేను అడిగిన. ప్రభుత్వం నుంచి ఏమన్నా వచ్చిందా అమ్మా అని అడిగిన. రెండున్నర నెలలు అయిపోయింది.. మంచిర్యాలలో ఉన్నది కాంగ్రెస్ ఎమ్మెల్యే.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. జరిగింది ఒక విషాదం.. ఏ రాజకీయ పరమైన హడావిడి లేదు.. ఏ ఆర్భాటం లేదు.. ఏ ఎన్నిక లేదు.. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. నలుగురితో మాట్లాడుతుంటే ఒక్కొక్కరిది ఒక్కో బాధ. వాళ్లందరు చెప్పింది ఒక్కటే మాట..

ఇవాళ నలుగురు రైతులు చనిపోతే ఒక్క రైతుకు మాత్రమే రూ.5 లక్షలు వచ్చి ంది. అది కూడా ఎక్కడిది.. కేసీఆర్ పెట్టిన రైతు బీమా నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. కానీ మిగిలిన ముగ్గురికి రూ.5 లక్షలు కాదు కదా.. రూ.5 వేలు కాదు.. 5 పైసలు కూడా ప్రభుత్వంనుంచిసహాయంఅందలేదని కేటీఆర్ మండిపడ్డారు.

# జర్నలిస్టుల పురస్కారాలను కొనసాగించాలి కే విరాహత్ అలీ




గత ప్రభుత్వం జర్నలిస్టులకు పురస్కారాలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని విస్మరించిందని, వాటిని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఙఖఔజీ) రాష్ట్ర అధ్యక్షుడు కే విరాహత్ అలీ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఆ ప్రకటనలో జర్నలిస్టుల పాత్ర గురించి వెల్లడించిన అంశాలు.. చరిత్రాత్మకమైన తెలంగాణ ఉద్యమం లో జర్నలిస్టులు పోషించిన పాత్ర క్రియాశీలకం.తెలంగాణ ఉద్యమం లో జర్నలిస్టులు కేవలం వార్తలను సేకరించి, ప్రచారం చేసే బాధ్యతకే పరిమితం కాలేదు. ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేయడం, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను, వాస్తవాలను ప్రజలకు చేరవేసి ఉద్యమానికి నైతిక బలం చేకూర్చారు. తెలంగాణ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న వివక్షను, సామాజిక-ఆర్థిక అసమానతలను, ప్రాంతీయ అన్యాయాలను చర్చకు తీసుకువచ్చారు. అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులు ఉద్యమకారులతో కలిసి ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అదేవిధంగా పలుచోట్ల ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీలకు కూడా నాయకత్వం వహించారు.ఉద్యమ సమయంలో పోలీసులు జర్నలిస్టుపై లాఠీచార్జీలు జరిపిన సంఘటనలు ఎన్నో చోట్ల చోటుచేసుకున్నాయి. ఉద్యమానికి కేంద్రంగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీతో పాటు పలు చోట్ల పోలీసులు కెమెరాలను ధ్వంసం చేయడం, వార్తా సేకరణను అడ్డుకోవడం, జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడట, గాయపర్చడం వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ విధినిర్వహణలో జర్నలిస్టులు వెనుకడుగు వేయలేదు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను నిర్వర్తించారు.అంతేకాకుండా, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నందుకు పలువురు జర్నలి స్టులు తమ ఉద్యోగాలను కూడా కోల్పో యారు. కొందరు యాజమాన్యాల ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. మరికొందరు తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇచ్చినందుకు ఉద్యోగాలకు రాజీనామా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి తెలంగాణ సమాజం కోసం తమ జీవితాలను అంకితం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో జర్నలిస్టుల పాత్రను గత ప్రభుత్వం గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజున జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలు ( అందించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియ కొనసాగించేందుకు కమిటీ సిఫారసు చేయాలని కోరుతున్నాం.

ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని సేవలందించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తింపు కల్పించే విధంగా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించి, వారి సేవలకు తగిన గౌరవం, గుర్తింపు, ప్రభుత్వం కల్పించే అన్ని అర్హతలను అందించాలి.తెలంగాణ ఉద్యమ చరిత్రలో జర్నలిస్టుల సేవలు, త్యాగాలు చిరస్థాయిగా నిలిచేలా కమిటీ న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి.

# రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కేటీఆర్



**మంచిర్యాల:** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటుంబాలకు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆర్థిక సహాయం అందించారు. మే 6న లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపాడుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలుగురు రైతు కుటుంబా లకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థికసాయాన్ని అందిం చారు.కాగా, మంగళవారం మంచి ర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చేరకున్న కేటీఆర్ లక్షెట పేట సమీపంలోని అంకతిపల్లిలోని వాసవీ ఫంక్షన్‌హాలుకు చేరుకుని రైతు సదస్సులో పాల్గొంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులు పడుతున్న ఇబ్బందులు, వైఫల్యాలను వివరించడంతో పాటు బీఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి, అభివృద్ధికిచేసిన పనులను వివరించనున్నారు.

బుధవారం,
జూలై 22, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక



# అమెరికాలో గుండెపోటుతో ఏపీ యువకుడు మృతి

**అమరావతి :** అమెరికాలో గుండెపోటుతో ఏపీ యువకుడు మృతి చెందాడు. పల్నాడు జిల్లా గురజాల మండలం దైద గ్రామానికి చెందిన రవితేజ (34) 2019లో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాడు. ఒహాయో రాష్ట్రం క్లీవ్ ల్యాండ్‌లో నివాసం ఉంటూ ఇటీవల కొత్త ఇంటిని కొనుగోలు చేసి గృహప్రవేశానికి తలిదండ్రులను పిలిపించుకున్నాడు. కాగా, ఈనెల 18న రాత్రి అందరూ కలిసి భోజనం చేస్తుండగా రవితేజకు తీవ్రమైన గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. సర్జరీ చేసినప్పటికీ పరిస్థితి విషమించడంతో రవితేజ చనిపోయినట్లు తెలిసింది.



# ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు
## తాజాగా బాపట్ల జిల్లాలో నమోదు

**అమరావతి :** ఏపీలో కరోనా కేసులు పెరుగుతుండడం ప్రజలను కలవరపాటుకు గురి చేస్తుంది. గత జూన్ 26 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 కొవిడ్ కేసులు ( నమోదయ్యాయి. బాపట్ల జిల్లాకు చెందిన ఒక వ్యక్తికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసు పత్రికి తరలించారుజీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఆసు పత్రిలో కరోనా కేసుల నిర్వహణకు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. కరోనా సోకిన రోగులను ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అందించడానికి ప్రత్యేక కోవిడ్ వార్డును, రోగులను పరీక్షించడానికి ప్రత్యేకంగా కోవిడ్ అవుట్ పేషెంట్ విభాగాన్ని ప్రారంభిం చారు. కరోనా కేసులకు సంబంధించి ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఆర్ఎఫ్.5 కేసులు ఎక్కువగా సింగపూర్, ఆగ్నేయాసియా దేశాల్లో నమోదవుతున్నాయని వివరించారు. ఇటీవల ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, కాని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వేరియంట్ లక్షణాల్లో.. ముఖ్యంగా గొంతునొప్పి, దగ్గు, జ్వరం, తలనొప్పి, ముక్కు కారడం లేదా మూసుకుపోవడం, అలసట, ఒంటి నొప్పులు ఉంటాయంటున్నారు.




# రిజిస్ట్రేషన్ల రాబడి రూ.1.48 లక్షలే

**చిత్తూరు కలెక్టరేట్):** రిజిస్ట్రేషన్ సేవాకేంద్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన పెన్‌డౌన్ సమ్మె మంగళవారం రెండోరోజుకు చేరింది. దీని ప్రభావం రిజిస్ట్రేషన్ల రాబడిపై పడింది. తొలి రోజైన సోమవారం రూ.4.71 లక్షల ఆదాయం రాగా, మంగళవారం రూ.1,48,100 మాత్రమే ప్రభుత్వ ఖజానాకు చేరింది. సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయాల వారీగా.. చిత్తూరు రూరల్ రూ.57,500, నగరిలో రూ.41, 000, చిత్తూరు ఆర్వో ద్వారా రూ.30,000, బంగారుపాళ్యంలో రూ.18,900, కుప్పంలో రూ.700 మాత్రమే వచ్చింది. కార్వేటినగరం, పలమనేరు, పుంగనూరు ఎస్ఆర్‌లలో ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగలేదు. పెన్‌డౌన్ సమ్మె వివరాలు తెలియడంతో కక్షిదారులు ఎవరూ రాకపోవడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోయాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే చిత్తూరు ఆర్వో కార్యాలయం ఈసీలు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు, ఇతరత్రా పనుల కోసం వచ్చిన ఐదుగురు తప్పితే.. ఇంకెవరూ రాలేదు. కాగా, చిత్తూరు నగరం గిరింపేట లోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు. డాక్యుమెంట్ తయారీని ఆర్వి?సకేలకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని కోరారు.



# దాతల స్పందనే ఆమెకు ఊపిరి

**మదనపల్లె.:** పేదింటి బిడ్డ. తండ్రి ప్రోత్సాహంతో ఉన్నత చదువు చదివింది. ఇప్పుడు తీవ్రవ్యాధితో పోరాడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం కరసనపల్లె గ్రామంలోని వెంకటరమణ,లక్ష్మీ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నా వెంకటరమణ పిల్లలను చదివించారు. వీరిలో చిన్నమ్మాయి రమ్యశ్రీ బెంగళూరులో చార్టెర్డ్ అకౌంటెన్సీ చివరి సంవత్సరం చదువుతోంది. ఈ తరుణంలో ఇటీవల ఆమె అనారోగ్యం పాలైంది. పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించినా వ్యాధి దారికి రాలేదు. కొద్ది రోజుల క్రితం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షలు చేయించారు. రెండు ఊపిరి తిత్తులూ దెబ్బతిన్నట్లు వైద్యులు గుర్తించారు. లింఫాంజియో లియో మయోమా టోసస(ల్యామ్) అనే అరుదైన వ్యాధితో బాధపడుతోందని నిర్ధారించారు. అత్యవసరంగా ఊపిరితిత్తుల మార్పిడికి శస్త్రచికిత్స చేయాలన్నారు. ఇందుకోసం రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకూ ఖర్చు అవుతుందన్నారని బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఆ పేద కుటుంబం తమకున్న ఎకరా భూమి, ఇంటిని అమ్మేసి రూ.15 లక్షలకుపైగా ఖర్చు చేసింది. ప్రస్తుతం రమ్యశ్రీ వెంటిలేటర్‌పై ఉంది. రోజువారి రూ.2వేలకుపైగా ఖర్చవుతోందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయార్ద్ర హృదయులు స్పందించి బిడ్డ ప్రాణాలు కాపాడాలని రమ్యశ్రీ కుటుంబీకులు కోరుతున్నారు.

శామకూరి రమ్యశ్రీకి చెందిన పెద్దపం జాణి యూనియన్ బ్యాంకు ఖాతా నంబరు( 230210 100110030)కు లేదా 9640450872/ 7569298992 ఫోన్ నంబర్ల ద్వారా ఆర్థిక సాయం పంపి ఆదుకోవాలని వారు అభ్యర్థి స్తున్నారు.



# అభిషేక సమయంలో తైలం పోస్తే పాలలా

**ఐరాల:** ఐరాల మండలం చినవెంకటంపల్లె సమీపంలోని మృత్యుంజయ ఈశ్వరాలయంలో వింత ఘటన చోటుచేసుకుంది. మూలవిరాట్‌కు వారం కిందట అభిషేకం నిర్వహించే సమయంలో నువ్వుల నూనె పోస్తే.. తెల్లగా పాలలా మారడాన్ని అర్చకుడు గుర్తించారు. అభిషేకం పూర్తయ్యాక తిరిగి తైలం పోస్తే అది తెల్లగా మారకపోవడం గమనార్హం. దీనిపై తిరుపతిలోని ఎస్వీయూ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ పద్మావతిని అడగ్గా.. శివలింగంపై సహజంగానే నీటి ధార పడడం ఉంటుందన్నారు. ఈ తేమకు నువ్వుల నూనె తోడైనప్పుడు ఇలా తెలుపు వర్ణంతో కూడిన దృశ్యం కనిపించవచ్చన్నారు. దీనికితోడు ఆలయం లోపలున్న లైటింగ్ ప్రతిబింబించడం వల్ల కూడా ఇలా కనబడవచ్చన్నారు. ఈ అంశానికి సంబంధించి ఇంతకుమించిన శాస్త్రీయ నిర్ధారణ ఏమీ ఉండదన్నారు.





# స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహిద్దాం

**తిరుపతిసెంట్రల్:** స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా యువకుల్లో వినూత్న ఆలోచనలను వెలికి తీయొచ్చని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, పారిశ్రామిక దృక్పథం, స్టార్టప్ సంస్కృతి,పెట్టుబడులకు సిద్ధత పెంపొందించడమే లక్ష్యంగా తిరుపతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో మంగళవారం కచ్చపి ఆడిటోరి యంలో స్టార్టప్ పిచ్చాథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 300మంది విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఆవిష్కర్త లు, అధ్యాపకులు, పరిశ్రమ ప్రతినిధులు మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు చెందిన భాగస్వాములు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జ్ఞాన్ సర్కిల్ వెంచర్స్ భాగస్వామి, స్టేషన్ 8ఎస వ్యవస్థాపకుడు దీనానాథ్ హరపనహళ్లి మాట్లాడుతూ వినూ త్న ఆలోచనలు మాత్రమే కాకుండా సమర్థ వంతమైన అమలు, వినియోగదారుల అవస రాలపై అవగాహన విజయవంతమైన స్టార్ట్‌పలకు కీలకమని పేర్కొన్నారు. స్టార్ట్‌పలకు అవసరమైన చట్టపరమైన సన్నద్ధత, మేధోసం పత్తి హక్కుల పరిరక్షణ, నియంత్రణ నిబంధ నల అనుసరణ అంశాలపై లెక్స్‌స్టార్ట్ పార్ట్నర్స్ కు చెందిన స్మితా రెడ్డి సూచనలందించారు. కెల్విన్స్‌కే వ్యవస్థాపకుడు ప్రద?పకుమార్ సుందరరాజ్ తన పారిశ్రామిక ప్రయాణాన్ని వివరిస్తూ యువత వినూత్నంగా ఆలోచించా లని, సవాళ్లను అవకాశాలుగా మలుచు కుం టూ పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 10 స్టార్ట్‌పలు తమ వినూత్న ఆలోచనలను జ్యూరీ సభ్యుల ముందుంచాయి. దీనానాథ్, స్మితా రెడ్డి, ప్రదపకుమార్ సుందరరా జ్,విజ యవంత్ మాథూర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఇంక్యుబేషన్ విభాగాధిపతి ప్రగతి సభ్యులుగా ఉన్న జ్యూరీ ఆవిష్కరణ, వ్యాపార సాధ్యత, విస్తరణ అవకాశాలు, మార్కెట్ సామర్థ్యం, చట్టపరమైన సిద్ధత, అమలు వ్యూహాలు మరియు పెట్టుబడులకు సిద్ధత వంటి అంశాలపై సూచనలందించింది.




# భూసేకరణ పనులను వేగవంతం చేయండి

**తిరుపతి:** జిల్లాలో రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసిటీ ఫేజ్-2, ఏపీఐఐసీలోని ఎల్‌జీ ఫేజ్ 1, 2, 3, శ్రీసిటీ ఫేజ్ 1, 2, 3, 4, నాయుడుపేట ఫేజ్ 2, వానెల్లూరు, పాగాలి, రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్ కోర్టు కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని,వెబ్‌ల్యాండ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు, వీసీఐసీ రోడ్డు, ఏపీఐఐసీ ప్రాజెక్టు, వైజాగ్ చెన్నై కారిడర్ పైపులైను పనులు, రైల్వేప్రాజెక్టు పనులు, పురోగతిలో ఉన్న నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు పూడి, గుమ్మడిపూండి గూడూరు, గూడూరు రేణిగుంట, పాకాల తిరుపతి, తిరుపతి కాట్పాడి, ఆరక్కోణం రేణిగుంట రూట్లకు సంబంధించిన రైల్వేప్రాజెక్టు పనులను వేగవంతం చేయలన్నారు. నాయుడుపేట రేణిగుంట, రేణిగుంట - కడప, రేణిగుంట నుంచి చెన్నై జాతీయ రహదారి, సాగరమాల కింద చేపట్టిన పనులు నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. అలాగే ఎయిర్‌పోర్టు, కరకంబాడి, ఎంఐజీ లేఅవుట్, తిమ్మాజి కండ్రిగ పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జేసీ గోవిందరావు,ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రక్ష?షరెడ్డి, దేవేంద్రరెడ్డి, ఏపీఐఐసీ జడ్ఎం విజయ్‌భరత్‌రెడ్డి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్సు అధికారి శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా ద్రౌపదీ కల్యాణోత్సవం

**శ్రీకాళహసి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి అలయ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ద్రౌపదీ కల్యాణం జరిగింది. ముందుగా ద్రౌపదీదేవి సమేత ధర్మరాజస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం కూడా చప్పరంపై స్వామి అమ్మవార్లు పురవిహారం చేశారు. ఈవో బీకే వెంకటేశులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి నుంచి వాంగ్‌చుక్

## డిశ్చార్జ్ హెల్త్ బులెటిన్‌లో ఏం ఉందంటే

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్‌సఫ్దర్‌జంగ్ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీలో జవాబుదారీతనం కోరుతూ అమరణ నిరాహార దీక్షకు పూనుకున్న ఆయనను.. హైకోర్టు ఆదేశాలనుసారం ప్రైవేట్ హాస్పిటల్‌కు అప్పగించారు సఫ్దర్‌జంగ్ వైద్యులు. మంగళవారం సాయంత్రం 6:40 గంటల సమయంలో సోనమ్‌కు అందించిన చికిత్స వివరాలతో కూడిన హెల్త్ బులెటిన్‌ను తదుపరి ఆయన చేరనున్న మోదాంత ఆస్పత్రి వైద్యులకు అప్పగించారు. జంతర్ మంతర్ వద్ద 21 రోజులుగా అమరణ నిరాహార దీక్ష చేసిన సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు హైకోర్టు ఆదేశాలతో బలవంతంగా సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించారు. అయితే.. తన భర్తను



ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అను మతి కోరుతూ అన్మోగ్ గీతాంజలి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో.. దేశంలోని పౌరులకు తమకు నచ్చిన చోట చికిత్స తీసుకునే హక్కు ఉందని పేర్కొన్న ధర్మాసనం సోనమ్‌ను తరలించేందుకు అనుమతిచ్చింది. అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా అభ్యంతరం చెప్పలేదు.

# రాజీనామా లేఖ ఎలా రాయాలో విద్యామంత్రికి

## తెలియదేమో మహువా మొయిత్రా

**ఢిల్లీ:** ప్రశ్నపత్రాల లీకేజీ ఉదంతం నేపథ్యంలో కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పై తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా సెటైర్‌లు వేశారు. రాజీనామా లేఖ ఎలా రాయాలో ఆయనకు బహుశా తెలియదేమోనని ఎద్దేవా చేశారు. నీట్ పరీక్షల్లో అక్రమాలకు వ్యతిరేకంగా, విద్యావ్యవస్థలో సంస్కరణలు కోరుతూ 'కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. పార్లమెంట్‌వైపు సాగిన 'చలో సంసద్' మార్చ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు జరిపిన లాఠీచార్జిపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ధర్మేంద్ర ప్రధాన్‌ను రక్షించడం కోసమే ప్రభుత్వం పోలీసు బలగాలను ఉప



యోగిస్తోందని, ఇరవై మందికిపైగా విద్యార్థుల మరణాలకు ఆయనే బాధ్యుడని సీజేపీ ఆరోపించింది. మరోవైపు కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ నిరాహార దీక్ష 24వ రోజుకు చేరుకుంది. భద్రతా సిబ్బంది ఆంక్షలు, భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వాల ంటీర్లు ఆందోళన స్థలాన్ని శుభ్రంచేస్తూ నిరస నను కొనసాగిస్తున్నారు.

ఈ నేపథ్యంలో కేం ద్రంపై రాజకీయ ఒత్తిడి మరింత పెరు గుతోంది.

# వాళ్లను తిరిగి చేర్చుకునే

## ప్రసక్తే లేదు మమతాబెనర్జీ



**కోల్‌కతా :**పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనర్జి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె స్పష్టంచేశారు. అదే సమయంలో రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు 'ఇండియా కూటమి లోని పక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. కోల్‌కతాలో మంగళవారం ఓ కార్యక్రమంలో మమతబెనర్జీ మాట్లాడారు. లౌకికవాదాన్ని, సమాఖ్య స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలనను కాపాడుకోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విపక్ష కూటమిలోని పార్టీలు విభేదాలను పక్కనపెట్టి ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని వీడిన ద్రోహులను ఎప్పటికీ తిరిగి చేర్చుకోబోమని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టంచేశారు.'పార్టీని వీడుతున్న వారికి నేను ఒక్కటే చెబు తున్నా. బీజేపీకి మద్దతుగా నిలవాలనుకుంటే నేరుగా ఆ పార్టీలోనే చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నా. ఎంత ఎక్కువ మంది వెళ్లిపోతే నాకు అంత సంతోషం.

ఆయా స్థానాలను యువ నాయకులతోభర్తీచేస్తాఅని మమతాబెనర్జి వ్యాఖ్యానించారు.

# రాహుల్ గాంధీ ధర్నా భగ్నం కాంగ్రెస్ నేతల

## అరెస్టుతో ప్రధాని నివాసం వద్ద ఉద్రికత్త



ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు ఐదు డిమాండ్లతో ప్రధాని ఇంటి ముందు బైఠాయించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేంద్ర మంత్రి వచ్చి మాట్లాడినా తమ డిమాండ్ల కోసం పట్టుబట్టిన ఆయనను బలవంతంగా మోడీ ఇంటి ముందు నుంచి లాక్కెళ్లారు పోలీసులు. కాంగ్రెస్ నిరసన ప్రదర్శనకు సంఘీభావం తెలిపిన సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్‌ను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఛలో పార్ల మెంట్ సందర్భంగా విద్యార్థులపై, కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలపై పోలీసుల లాఠీ ఛార్జికి నిరసనగా మంగళవారం ప్రధాని నివాసానికి రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ర్యాలీగా వెళ్లారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసగా చేతులకు సంకెళ్లతో రాహుల్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు అక్కడ బైఠాయించి. విషయం తెలిసి చర్చల కోసం కేంద్రమంత్రిని పంపగా.. రాహుల్ వెనక్కి తగ్గలేదు.

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ మృతులకు రూ.1కోటి పరిహారం చెల్లించా లని రాహుల్ డిమాండ్ చేశారు.దాదాపు మూడు గంటలకు పైగా వారంతా అక్కడే కూర్చొన్నారు. దాంతో, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్వయంగా వచ్చి మాట్లాడినా.. బుజ్జగి ంచే ప్రయత్నం చేసినా రాహుల్ వినలేదు. అక్కడి నుంచి నేరుగా హోం మంత్రి అమిత్ షా దగ్గరకు వెళ్లిన జితేంద్ర.. మళ్లీ రాహుల్‌తో మాట్లాడే ప్రయత్నం చేసినా ఆయన మేము ఇక్కడి నుంచి కదలం అని భీష్మించుకున్నారు. దాంతో, రంగంలోకి దిగిన పోలీసులు రాహుల్ సహా కాంగ్రెస్ నాయకులు ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, కార్యకర్త లను ప్రధాని నివాసం ముందు నుంచి తరలిస్తున్నారు.

# కార్యకర్తలు ఆందోళన చేస్తుంటే బర్గర్ తిన్న సీజేపీ ప్రతినిధి

## బాధ్యతల నుంచి తొలగించిన సీజేపీ



కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన హింసాత్మకంగా మారింది. ఇటు యువత, విద్యార్థులు పలువురు తీవ్రంగా గాయపడగా.. భద్రతాదళ సిబ్బంది కూడా గాయాలపాలయ్యారు. ఒకపక్క పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఇంత జరుగుతుంటే.. మరోపక్క సీజేపీకి చెందిన ఒక అధికార ప్రతినిధి చేసిన పని సంచలనంగా మారింది.విజేత దహియా అనే యువకుడు, ఫిలిం మేకర్ సీజేపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నాడు. అతడు కూడా సోమవారం నాటి నిరసనలో పాల్గొన్నాడు. అయితే, ర్యాలీ హింసాత్మకంగా మారుతున్న సమయంలో అతడు చాలాసేపు కనిపిం చకుండా పోయాడు. నేతలు, విద్యార్థులు, యువత లాఠీ దెబ్బలు తింటూ ఉంటే.. అత డు మాత్రం దగ్గర్లో ఉన్న ఒక ఫుడ్ ఔట్‌లెట్‌కు వెళ్లి బర్గర్ తిన్నాడు. నిరసన కార్యక్రమాన్ని వదిలివేసి మరీ బర్గర్ తిన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో అతడు బర్గర్ తింటూ కనిపంచాడు. దీంతో విజేత దహియా తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంత బాధ్యతాయుతమైన ఉద్యమం జరుగుతుంటే ఇలా మధ్యలో వదిలేసి ఫుడ్ కోసం వెళ్లేంత నిర్లక్ష్యం ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

దీనిపై విజేత దహియా స్పందించాడు. తనకు బాగా ఆకలేయడం వల్లే వెళ్లి ఫుడ్ తిన్నానని పేర్కొన్నాడు. ఒక వ్యక్తి ఆహారం తీసుకో వడమే పెద్ద తప్పా అంటూ ప్రశ్నించాడు. పైగా ర్యాలీ ముగిసిందని భావించడం వల్లే తాను అక్కడినుంచి వెళ్లిపోయానని చెప్పాడు. అయితే, అతడి ప్రవర్తన తీరుపై సీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. బాధ్యతారాహి త్యంగా ఉన్నందుకుగాను అతడిని సీజేపీ అధి కార ప్రతినిధి బాధ్యతల నుంచి తప్పిస్తు న్నట్లు ప్రకటించింది.

పార్టీకి సంబంధించి అన్ని బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపింది.

ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటన చేసింది.

# ఫలించని బుజ్జగింపులు కేంద్రం

## ముందు కాంగ్రెస్ 5 డిమాండ్లు



**ఢిల్లీ :** లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సీజేపీ కార్యకర్తలపై లాఠీ చార్జ్‌ని నిరసిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ ఇంటి ముందు చేపట్టిన నిరసన కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీకి నచ్చ చెప్పేందుకు రంగంలోకి దిగిన కేంద్ర మంత్రి జితేంద్ర ప్రసాద్ రాహుల్‌ను బుజ్జింగించే ప్రయత్నం చేశారు. ఆందోళన విరమించాలని కోరారు. దీనినికి రాహుల్ గాంధీ విరమించమని తేల్చి చెప్పారు. ఆందోళన విరమించాలంటే ఐదు డిమాండ్లను ఒప్పుకోవాలని షరతు విధించారు.

**డిమాండ్స్ ఇవే..**

విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలి.నీట్ పేపర్ లీక్‌తో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలి .ఢిల్లీలో జరిగిన హింసపై దర్యాప్తు చేయాలి. విద్యార్థుల సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు.డిమాండ్స్ నెరవేరే వరకు ఆందోళన కొనసాగుతుందని చెప్పారు. దీంతో కేంద్ర మంత్రి అక్కడ నుంచి నేరుగా హోంశాఖ మంత్రి అమిత్ షా వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదనలను వివరించారు.

# ఇరాన్ కువైట్‌పై ఇరాన్ దాడులు శాంతి చర్చల

## కోసం పాక్ చేరుకున్న ఇరాన్ మంత్రి

ఇరాన్, అమెరికా యుద్ధం తీవ్రంగా కొనసాగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడి చేస్తుంటే.. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులకు దిగుతోంది. తాజాగా బహ్రెయిన్, కువైట్ దేశాలపై దాడులకు పాల్పడ్డట్లు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. రెండు దేశాల్లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసినట్లు, అలాగే అక్కడి రాడార్ వ్యవస్థపై దాడికి పాల్పడ్డట్లు వెల్లడించింది. అమెరికా వరుసగా పదోరోజు (సోమవారం) రాత్రి ఇరాన్‌పై దాడులకు దిగింది.ఇరాన్‌లోని అనేక ప్రాంతాలపై ఒకేసారి అమెరికా దాడి చేసింది. దీనికి బదులుగా తాము అమెరికా మిత్రదేశాల్లోని స్థావరాలపై దాడి చేశామని పేర్కొంది. మరిన్ని డ్రోన్, క్షిపణి దాడులకు సిద్ధంగా



ఉండాలని సూచించింది. మరోవైపు జోర్డాన్‌పై కూడా ఇరాన్ దాడికి దిగింది. అనేక పౌర నిర్మాణాలపై విరుచుకుపడింది. అయితే, ఇరాన్ ప్రయోగించిన ఐదు డ్రోన్లను, మూడు క్షిపణుల్ని నేల కూల్చామని జోర్డాన్ సైన్యం ప్రకటించింది. కువైట్‌లోని విద్యుత్ సరఫరా వ్యవస్థలు, నీటి రవాణా వ్యవస్థలపై ఇరాన్ దాడి చేసింది. దీంతో అక్కడ భారీ అగ్ని ప్రమాదం సంభవించి, నష్టం జరిగింది. ముఖ్యంగా కువైట్‌కు చెందిన 90 శాతం నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నట్లు సమాచారం. మరోవైపు ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీసేలా అమెరికా దాడి చేస్తోంది.

హార్ముజ్ జలసంధిలోని వాణిజ్య నౌకలపై కూడా అమెరికా దాడికి పాల్పడింది. ఒకపక్క ఇరు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్నప్పటికీ మరోవైపు శాంతి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాతో శాంతి చర్చల కోసం ఇరాన్ మంత్రి ఎస్కందర్ మొమేనీ మంగళవారం పాకిస్తాన్ చేరుకున్నారు. అక్కడ పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను కలిశారు. అనంతరం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను కూడా కలిశారు. అయితే, ఈ అంశంపై ఇంతకుమించి వెల్లడించేందుకు సంబంధిత వర్గాలు నిరాకరించాయి. కానీ, ప్రస్తుత పరిస్థితిపై, శాంతి స్థాపన అంశంపై చర్చించినట్లు సమాచారం.

# బ్రిటన్‌లో తొలి ఏఐ మంత్రిగా

## బాధ్యతలు స్వీకరించిన కనిష్క నారాయణ్

**బ్రిటన్:** బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశానికి తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మంత్రి గా భారత మూలాలున్న కనిష్క నారాయణ్ బాధ్యతలు స్వీకరించారు. కనిష్క నారాయణ్‌ను ఏఐ మంత్రిగా నియమిస్తున్నట్లు భారత నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ మంగళవారం ఉదయం ప్రకటి ంచారు. ఆ మేరకు తాజాగా కనిష్క నారా యణ్ బాధ్యతలు స్వీకరించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థికవ్యవస్థతో దాని అనుసం ధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అను భవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐవల్ల కలిగే ప్రయోజనాలను అందిపు చ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పు లను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కాగా కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు.ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన క్యాబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణతోపాటు లీసా నాండీ ఉన్నారు.

# ఒకే కాన్పులో నలుగురు ఆడపిల్లలకు జన్మనిచ్చిన మహిళ ఇప్పటికే ముగ్గురు పిల్లలు

**ఆస్ట్రేలియా :**ఆస్ట్రేలియా కు చెందిన ఓ 34 ఏళ్ల మహిళ ఆశ్చర్యకరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఆమె ఇటీవల నలుగురు ఆడపిల్లలకు జన్మనిచ్చింది. నలుగురూ ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. అప్పటికే ముగ్గురు చిన్న పిల్లలను పెంచుతున్న ఆ ఇంటిసభ్యుల సంఖ్య ఈ నలుగురు పిల్లల రాకతో మొత్తం 9 కి పెరిగింది. కానీ ఈ సంతోషకరమైన పరిణామం రాత్రికి రాత్రే వారికి సరికొత్త సవాళ్లను తెచ్చిపెట్టింది.నలుగురు ఆడపిల్లలు పుట్టడం తల్లిదండ్రులుగా తాము మర్చిపోలేని ఆశీర్వాదమని ఆ దంపతులు అన్నారు. అయితే వారిని సంరక్షించేందుకు ఆర్థిక వనరులు అవసరమని, ముఖ్యంగా డైపర్లు, పాలు,



బట్టలు లాంటి రోజువారీ ఖర్చులు ఊహించని భారమేనని ఆందోళన చెందుతున్నారు. ఒకేసా రి నలుగురు నవజాత శిశువులను పోషించేందుకు స్నేహితులు, అభిమానులు చాలా సాయంగా నిలిచారని తెలిపారు. మరికొంత మంది కూడా ఆ దంపతులపట్ల ప్రశంసలు కురిపిస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు.ఇంత పెద్ద కుటుంబాన్ని నిర్వహించే క్రమంలో సమాజం నుంచి లభిస్తున్న మద్దతు వారికి ఎంతో విలువైందిగా మారింది. అయితే పిల్లలు అందరితో కలిసి ఒకేసారి బయటికి వెళ్లడం ఇప్పుడు ఆ దంపతులకు ఒక సమస్యగా మారింది. ప్రస్తుతం వాళ్లకు ఉన్న కారులో అందరూ సురక్షితంగా కూర్చోవడానికి సరిపడా సీట్లు లేవు. ఆసుపత్రి పర్యటనలు, స్కూల్ డ్రాప్‌లు, ఇతర ప్రయాణా లు సులభంగా సాగేందుకు 10 సీట్ల వ్యాన్ అవసరం ఉంటుందని ఆ కుటుంబం భావిస్తు న్నది. అలాంటి వ్యాన్‌ను కొనుగోలు చేయడా నికి ఆ తల్లి ఆన్‌లైన్‌లో విరాళాల సేకరణను ప్రారంభించింది.మోనోజైగోటిక్ క్వాడ్రప్లెట్స్ ప్రపంచంలోనే అత్యంత అరుదైన గర్భధారణ రకాల్లో ఒకటి. అయితే నామోనా పేరుగల ఈ మహిళ విషయంలో విశేషం ఏమిటంటే.. ఆమెకు పుట్టిన ఈ నలుగురు శిశువులకు ఒకే మాయ ఉందని ఆమెకు వైద్యం చేసిన డాక్టర్ అలెక్సా బెండాల్ తెలిపారు.తేలిసినంత వరకు ఇదే ఏకైక కేసు అని చెప్పారు.

# 'గాడ్ ఆఫ్ వార్'లో ఎన్టీఆర్‌తో జతకట్టేది ఎవరు

## హీరోయిన్‌గా పలు బాలీవుడ్ స్టార్స్ పేర్లు వైరల్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన




మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. దీంతో 'గాడ్ ఆఫ్ వార్'లో నిజంగానే కియారా హీరోయిన్‌గా ఎంపికైతే.. తొలిసారి ఎన్టీఆర్ సరసన పూర్తి స్థాయి కథానాయికగా కనిపించే అవకాశం ఉంటుందనిఅభిమానులు భావిస్తున్నారు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. అయితే ఇవి కేవలం అభిమానుల అభిప్రాయాలే తప్ప, సినిమా ఫలితాలతో నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. ముంబైకి చెందిన కియారా అద్వానీ.. బాలీవుడ్‌లో ఫగ్లీతో కెరీర్ ప్రారంభించి, 'ఎం.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ', 'కబీర్ సింగ్', 'షేర్షా' వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. నటుడు సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ దర్శకత్వంలోని సమాచారం.

# నటి నుంచి వ్యాపారవేత్తగా సాక్షి అగర్వాల్

## పుట్టినరోజునే కొత్త కంపెనీ ప్రారంభం



దక్షిణాది సినీ నటి సాక్షి అగర్వాల్ తన జీవితంలో మరో కీలక అడుగు వేశారు. నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఇప్పుడు వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి తన చిరకాల కలను నిజం చేసుకున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా 'ఓకూ పేరుతో ప్రీమియం పెర్ఫార్మెన్స్ న్యూట్రిషన్ కంపెనీని అధికారికంగా ప్రారంభించారు. కొత్త సంస్థ ప్రారంభం సందర్భంగా సాక్షి అగర్వాల్ భావోద్వేగంగా స్పందించారు. ఈ ప్రాజెక్ట్ కోసం తాను గత ఐదేళ్లుగా నిరంతరం పరిశోధనలు నిర్వహిస్తూ, ఉత్పత్తుల నాణ్యత, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజల అంచనాలకు తగ్గట్టుగా అత్యుత్తమ నాణ్యత కలిగిన పోషకాహార ఉత్పత్తులను రూపొందించడమే నా లక్ష్యం. ప్రతి ఉత్పత్తి విషయంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో పనిచేశాను అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో అనేక న్యూట్రిషన్ ఉత్పత్తులకు సినీ ప్రముఖులు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారని, అయితే తాను ప్రారంభించిన సంస్థకు తానే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం ఎంతో గర్వంగా ఉందని సాక్షి తెలిపారు. సినిమా షూటింగ్‌లతో పాటు ఫిట్‌నెస్‌పై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తూ ఈ సంస్థను నిర్మించానని, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా నేను కలగన్న స్వప్నం నేడు సాకారమైంది. ప్రజలకు నమ్మకమైన, నాణ్యమైన పోషకాహార ఉత్పత్తులను అందించే సంస్థగా 'ఓకూ'ను తీర్చిదిద్దాలను కుంటున్నాను. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అని సాక్షి అగర్వాల్ వెల్లడించారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన సాక్షి అగర్వాల్.. ఆ తర్వాత తమిళ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 'రాజా రాణి', 'కాలా', 'విశ్వాసం', 'సిండ్రెల్లా', 'టెడ్డీ', 'అరణ్మనై 3', 'ది నైట్' వంటి పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. అలాగే 'బిగ్‌బాస్ తమిళ్' రియాలిటీ షోలో పాల్గొని మరింత ప్రజాదరణ పొందారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న సాక్షి.. ఇప్పుడు వ్యాపారవేత్తగా కూడా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించడం విశేషం. సినీ కెరీర్‌తో పాటు వ్యాపార రంగం లోనూ విజయవంతం కావాలని అభిమానులు, సినీ ప్రముఖులు

# అడ్వాన్స్‌డ్ బుకింగ్‌లో

## అదరగొడుతున్న అవెంజర్స్




**హాలీవుడ్ సినిమా అవెంజర్స్:** డూమ్స్‌డే డిసెంబర్‌లో విడుదల కానున్నది. కానీ దీనికి సంబంధించిన ఓ వార్త గ్లోబల్‌గా హాట్ టాపిక్‌గా నిలిచింది. అదేమంటే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్‌ను జూలై 20 నుంచి ప్రారంభించారు. ఈ అడ్వాన్స్ బుకింగ్ కేవలం 12 గంటల్లో 10 మిలియన్ డాలర్లు (రూ. 100 కోట్లు) వసూలు చేసి రికార్డు సృష్టించింది. మార్వెల్ స్టూడియో నిర్మించిన ఈ సినిమా ట్రైలర్ కూడా సోమవారమే రిలీజ్ అయ్యింది. డిస్నీ సంస్థ కొత్తగా ప్రారంభించిన లార్జ్ స్క్రీన్ ఫార్మాట్ ఇన్ఫినిటీ విజన్ లో మాత్రమే ఈ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు పెట్టారు. అమెరికా వ్యాప్తంగా 10 శాతం థియేటర్లలో ఈ ఫార్మాట్‌ను ఏర్పాటు చేశారు. ఐమ్యాక్స్ స్క్రీన్లకు పోటీగా డిస్నీ ప్రారంభించిన ఈ ప్రత్యేక ఫార్మాట్ సినీ అభిమానులకు బాగా నచ్చింది. ఈ సినిమాకు మరో ప్రత్యేక ఏమిటంటే జూనియర్ రాబర్ట్ డౌని రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దీనిలో డాక్టర్ డూమ్స్ పాత్ర పోషిస్తున్నాడు. అలాగే ఈ సినిమాలో క్రిస్ ఎవాన్స్, క్రిస్ హెమ్స్‌వర్త్, పెడ్రో పాస్కల్, ఆంటోని మ్యాకీ, పాల్ రడ్ వంటి సూపర్ స్టార్లు నటిస్తున్నారు. అదేవిధంగా అవెంజర్స్: ఇన్ఫినిటీవార్, అవెంజర్స్: ఎండ్‌గేమ్ చిత్రాలను డైరెక్ట్ చేసిన రూసో బ్రదర్స్ ఆంథోని, జో మళ్లీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటివరకు మిశ్రమ ఫలితాలు ఎదుర్కొంటున్న మార్వెల్ స్టూడియో ఈ సినిమాతో హిట్ కొట్టాలని చూస్తుంది.

ఈ సంస్థ నిర్మించిన డెడ్‌పూల్ అండ్ వోల్వరైన్, గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ-3, స్పైడర్ మ్యాన్: నో వే హోమ్ సినిమాలు ఆశించినంతగా విజయం సాధించలేదు. అయితే ఈ సినిమా డిసెంబర్ 18న విడుదల కానుండగా, అదే నెలలో డ్యూన్-3 విడుదలవుతుంది. ఏ సినిమా హిట్‌గా నిలుస్తుందో వేచి చూడాలి.

# జన నాయగన్‌లో విజయ్ ఓ సీక్వెన్స్ డైరెక్ట్ చేశాడట

## హైప్ పెంచేస్తున్న డైరెక్టర్ కామెంట్స్




కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం జన నాయగన్ . కార్తీ (ఖాకీ) ఫేం హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. జులై 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో డైరెక్టర్ హెచ్ వినోథ్ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. జన నాయగన్ పోస్ట్ క్లైమాక్స్ సీక్వెన్స్‌ను విజయ్ డైరెక్ట్ చేశాడట. ఈ సీన్‌లో డైరెక్టర్లు లోకేశ్ కనగరాజ్, అట్లీ, నెల్సన్ దిలీప్ కుమార్ విజయ్ పాత్రను వరుస ప్రశ్నలు అడుగుతారు. సిని మాకు హైలెట్‌గా నిలిచే సీన్లలో ఒకటిగా ఇది ఉంటుందన్నాడు హెచ్ వినోథ్. విజయ్ తోపాటు సిల్వర్ స్క్రీన్‌పై ఒకేసారి విజయ్ తోపాటు ముగ్గురు డైరెక్టర్లను చూడొచ్చన్నతాజా అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జన నాయగన్ చిత్రంలో పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మమితా బైజు కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్, కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్, విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. మూవీ మరో రెండు రోజుల్లో థియేటర్లలో సందడి చేయనున్న నేపథ్యంలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. జన నాయగన్ ముందుగా నిర్ణయించిన ప్రకారం ఇప్పటికే వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వక పోవడంతో నిలిచిపోయింది. ఆ తర్వాత సెన్సార్ చిక్కులను అధిగమించి ఫైనల్‌గా థియేటర్లకు రాబోతుండటంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతూతోంది.

# ఓజీ టెలివిజన్ ప్రీమియర్‌కి టైం ఫిక్స్

## సీక్వెల్‌పై కూడా జోరుగా సాగుతున్న కసరత్తులు





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దే కాల్ హిమ్ ఓజీ విడుదలై దాదాపు పది నెలలు గడిచినా.. ఆ సినిమా క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని పవన్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలవడానికి కారణం.. టెలివిజన్ ప్రీమియర్‌తో పాటు సీక్వెల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన అప్‌డేట్. ఇప్పటివరకు ఈ చిత్రం శాటిలైట్ హక్కులపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే తాజాగా ప్రముఖ తెలుగు ఛానెల్ ఈటీవీ ఈ సినిమా టెలివిజన్ హక్కులను సొంతం చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే ఛానెల్‌లో ప్రత్యేక ప్రోమోలు ప్రసారం అవుతుండగా.. ఆగస్టులో వచ్చే ఓ ప్రముఖ పండుగ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం చేయనున్నట్లు సమాచారం. దీంతో బుల్లితెరపై 'ఓజీ'ని చూడాలని ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఇక అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగించే వార్త ఏమిటంటే.. 'ఓజీ 2' తెరకెక్కించే దిశగా అధికారిక చర్చలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ సీక్వెల్‌ను రూపొందించాలనే ఆసక్తిని స్వయంగా పవన్ కళ్యాణ్ వ్యక్తం చేసినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగం ముగిసిన తీరు కూడా రెండో భాగానికి మంచి అవకాశాన్ని కల్పించడంతో, కథ అభివృద్ధిపై ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని సమాచారం. ఈసారి సీక్వెల్‌ను పవన్ కళ్యాణ్ తన సొంత నిర్మాణ సంస్థ 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. దర్శకుడు సుజీత్ మరోసారి మెగా ఫోన్ పట్టనుండగా.. సంగీత దర్శకుడు ఎస్. థమన్ కూడా సీక్వెల్‌కు సంగీతం అందించనున్నట్లు తెలుస్తోంది. మొదటి భాగానికి ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రాజెక్ట్ ప్రాథమిక చర్చల దశలో ఉండగా.. కథ, నటీనటులు, షూటింగ్ షెడ్యూల్ తదితర అంశాలపై చిత్రబృందం త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. 'ఓజీ' విజయంతో భారీ అంచనాలు ఏర్పడిన నేపథ్యంలో, రెండో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తెరకెక్కించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# అమితాబ్ బచ్చన్‌కు శస్త్రచికిత్స ఎమోషనల్

## బ్లాగ్‌తో అభిమానుల్లో ఆందోళన


బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఆరోగ్యానికి సంబంధించిన వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 83 ఏళ్ల వయసులో ఆయనకు ఇటీవల శస్త్ర చికిత్స జరిగినట్లు సమాచారం. ఈ విషయాన్ని అమితాబ్ బచ్చన్ నేరుగా వెల్లడించక పోయినా, తన వ్యక్తిగత బ్లాగ్‌లో చేసిన కామెంట్ ద్వారా అభిమానులకు పరోక్షంగా తెలియజేశారు. రోజువారీ జీవితంలో జరిగిన అనుభవాలు, ఆలోచనలు, సంఘటనలను తన బ్లాగ్ ద్వారా అభిమానులతో పంచుకునే అమితాబ్ బచ్చన్.. ఈసారి కూడా ఆస్పత్రి అనుభవాన్ని వివరించారు. శస్త్రచికిత్స, ఐసీయూలో నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందించిన సేవలు, అనంతరం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న విషయాలను ప్రస్తావించారు. దీంతో ఆయనకు ఇటీవల ఆపరేషన్ జరిగినట్లు అభిమానులు గుర్తించారు. బాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, ముంబైలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రిలో అమితాబ్ బచ్చన్‌కు ఈ శస్త్రచికిత్స జరిగినట్లు తెలుస్తోంది. అయితే అది ఏ ఆరోగ్య సమస్యకు సంబంధించినది? ఏ అవయవానికి ఆపరేషన్ చేశారు అనే విషయాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం బయటకు రాలేదు. దీంతో అభిమానుల్లో మరింత ఆసక్తి నెలకొంది. ఆస్పత్రి నుంచి ఇంటికి చేరుకున్న అనంతరం అమితాబ్ తన బ్లాగ్‌లో జీవితంపై భావోద్వేగంగా స్పందించారు. డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన



తర్వాత ఎదురయ్యే సవాళ్లు చాలా కఠినమైనవి. శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. జీవితంలో ఎంతటి విజేత అయినా, ఒక రోజు ఓటమిని ఎదుర్కోవాల్సిందే. అలాంటి కఠిన సమయాల్లో కొందరు ధైర్యంగా నిలబడతారు, మరికొందరు పరిస్థితులకు లొంగిపోతారు. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన తన మనసులోని భావాలను అభిమానులతో పంచుకున్నారు. 83 ఏళ్ల వయసులో అమితాబ్ బచ్చన్ శస్త్రచికిత్స చేయించుకోవడంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో వేలాది మంది ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ సందేశాలు పోస్టు చేస్తున్నారు. పలువురు సినీ ప్రముఖులు కూడా అమితాబ్ పూర్తి ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.

# 'సింహాద్రి'లో ఆ సీన్ కోసం ఇంట్లోనే యుద్ధం జరిగింది

## గ్లోబల్ వేదికపై రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్యలు




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత గుర్తింపు పొందిన భారతీయ దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మహేష్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ వారణాసి తో మరోసారి ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొనగా, విదేశాల్లో నిర్వహిస్తున్న ప్రమోషనల్ ఈవెంట్లలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన ఓ ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి.. సినిమా నిర్మాణంలో ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు. ముఖ్యంగా దర్శకుడిగా తాను తీసుకునే కొన్ని నిర్ణయాల విషయంలో తన కుటుంబ సభ్యులు, చిత్రబృందంతో విభేదాలు కూడా వస్తాయని ఆయన వెల్లడించారు. అలాంటి సందర్భానికి ఉదాహరణగా జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కించిన 'సింహాద్రి' చిత్రంలోని ఓ కీలక సన్నివేశాన్ని రాజమౌళి ప్రస్తావించారు. రాజమౌళి మాట్లాడుతూ.. 'సింహాద్రి' సినిమాలో హీరో ఒక మంచి వ్యక్తిని చంపాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సాధారణంగా హీరో చేత అలాంటి పని చేయించడం ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారనే సందేహాలు తన కుటుంబ సభ్యులు, టీమ్‌లో చాలామందికి ఉన్నాయని చెప్పారు. అయితే కథలో ఆ సంఘటన వెనుక బలమైన కారణం ఉందని, ఆ మంచి వ్యక్తిని హీరో చంపకపోతే వేలాది మంది అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని ఆయన వివరించారు. ఆ భావోద్వేగాన్ని ప్రేక్షకులకు బలంగా చేరవేయగలిగితేనే ఆ సన్నివేశం పనిచేస్తుందని తాను నమ్మానని రాజమౌళి వెల్లడించారు. ఆ సన్నివేశాన్ని ఉంచాలా తొలగించాలా అనే అంశంపై కుటుంబ సభ్యులు, చిత్రబృందంతో చిన్నపాటి వాదనలు జరిగాయని రాజమౌళి చెప్పారు. చివరికి కథలోని ఎమోషన్‌ను మరింత బలంగా తెరకెక్కించడంతో ఆ సీన్ ప్రేక్షకులను కదిలించిందని, సినిమా విజయానికి కూడా అది కీలకంగా మారిందని తెలిపారు. దర్శకుడిగా కొన్ని సందర్భాల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని, కథ చెప్పే విధానంపై నమ్మకం ఉంటే అలాంటి రిస్క్‌లు తీసుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ వేదికపై ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అనుపమ పరమేశ్వరన్ ధృవ్ విక్రమ్

## బ్రేకప్ రూమర్స్ అసలు నిజమేంటి

మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఈ సారి ఆమె సినిమాల కంటే వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలే ఎక్కువగా చర్చనీయాంశమవుతున్నాయి. తమిళ నటుడు ధ్రువ్ విక్రమ్‌తో ఆమె ప్రేమలో ఉన్నారని, ఇప్పుడు ఇద్దరూ విడిపోయారనే ప్రచారం కోలీవుడ్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అనుపమ, ధ్రువ్ విక్రమ్ కలిసి నటించిన 'బైసన్' సినిమా తర్వాత వీరి మధ్య సాన్నిహిత్యం పెరిగిందని, కొంతకాలంగా ప్రేమలో ఉన్నారనే వార్తలు అప్పట్లో వినిపించాయి. అయితే దీనిపై ఇద్దరూ ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. తాజాగా సోషల్ మీడియాలో మరోసారి వీరి గురించి బ్రేకప్ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అనుపమ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన కొన్ని పోస్టులు, అలాగే ధ్రువ్ విక్రమ్‌ను అన్‌ఫాలో చేసినట్లు కనిపించడంతో ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చింది. త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే ఊహాగానాల మధ్య ఇలాంటి వార్తలు రావడంఅభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

